


# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 01 సంచిక : 434 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.09.08.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాలి. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి లిజీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం.స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ రంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వడం బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనాఒత్తిడి తెస్తాం”అని సీఎంతెలిపారు. 42శాతం బిసి రిజర్వేషన్ లేకుండానే స్థానికసంస్థల ఎన్నికలకు పోయే అవకాశాలు దాదాపుగా స్పష్టం.

## శ్రీ చైతన్య స్కూల్లో రాఖీ డే




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరం శ్రీ చైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ పిల్లలకు రక్షాబంధన్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పిల్లలు ఉత్సాహంతో జరుపుకున్నారు ప్రతి విద్యార్థి తమ స్నేహితులతో కలిసి ఆనందంగా ఆటలాడారు. గేయాలు పాడారు పిల్లలందరూ రాఖీలు కట్టుకొని స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీ విద్యా గారు,

డీజీఎం చేతన్ గారు, ప్రిన్సిపాల్ రవి గారు, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి గారు, పి పి టి ఇంచార్జ్‌స్వాతిగారు,ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# “గిరిజన హక్కులు అమలు ఎప్పుడో..?

## పత్రికల పేజీల్లో మాత్రమేనా? నిత్యజీవితంలో అమలుపరస్తారా..?

### చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 8:**

ఆగస్టు 9 – ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం. 1994లో ఐక్యరాజ్యసమితి తీర్మానంతో ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి, హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చింది. కానీ, ఈ దినోత్సవం పతాకావిష్కరణలు, ప్రసంగాలు, ప్రదర్శనలతోనే పరిమితమైపోతుందా? లేక గిరిజనుల అసలు సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుందా? అన్నది ప్రశ్న

గిరిజనుల ఉనికి – ప్రమాదంలో తెలంగాణ గిరిజన సంఘం నేతలు చెబుతున్నట్లుగా,

అడవులు, భూములు, అటవీ సంపదపై హక్కులు క్రమంగా కోల్పోతున్నారు

కొత్త అటవీ సంరక్షణ చట్టం 2023 ద్వారా కార్పొరేట్లకు తలుపులు తెరవబడుతున్నాయి

కోట్లాది గిరిజనులు నిరాశ్రయులయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది

తరతరాలుగా కాపాడుకుంటూ వచ్చిన సంస్కృతి, భాష, ప్రకృతి ఆరాధన వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయి.

అసలు ప్రశ్న – ఎవరు నిజంగా వెనుకబడిన గిరిజనులు?

ప్రజాధర్మం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ గంభీరమైన ప్రశ్న వేశారు:

“గిరిజనులలో ఎవరు ముందు వరుసలో ఉన్నారు? ఎవరు అంచుల్లో ఉన్నారు?”

“ఆదివాసి పిల్లలకా? ఎరుకల పిల్లలకా? నాయక్‌పోడు లేదా లంబాడా జాతి పిల్లలకా?”

“తినడానికి తిండి, చదవడానికి పాఠశాల, జీవించడానికి కనీస సదుపాయం లేని గిరిజన పిల్లలకు ఎవరు అండగా నిలుస్తున్నారు?”

ప్రభుత్వాల నిర్లక్ష్యం – సమాజం సిగ్గుపడే స్థితి

గిరిజన మంత్రిత్వం ఖాళీగా ఉండడం

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం

విద్య, ఆరోగ్యం, ఉపాధి కోసం తగిన ప్రణాళికలు లేకపోవడం

ములుగు జిల్లాలో ఏర్పాటైన సమ్మక్క–సారక్క గిరిజన విశ్వవిద్యాలయం – ఇప్పటికీ గిరిజనుల కలలకి మించి ఏ మార్పూ తీసుకురాకపోవడం

సందేశం – ఈ దినోత్సవం మాటల్లో కాదు, మార్పులో జరగాలి



ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం పూలమాలలు, ప్రసంగాలు, ఫోటో సెషన్‌లకే పరిమితం అయితే గిరిజనుల భవిష్యత్తు పుస్తకాల చరిత్రలోనే మిగిలిపోతుంది.

ప్రజలుగా మనం సిగ్గుపడాల్సింది – రాష్ట్రంలో వేలాది గిరిజన పిల్లలు ఆకలి, నిరక్షరాస్యత, నిరుద్యోగంతో పోరాడుతున్నా ప్రభుత్వాలు నిశ్శబ్దంగా ఉండటం.

“గిరిజనుల హక్కులు పత్రికలలో కాదు – పట్టణాల నుండి తండాల వరకు చేరే విధానాల్లో ఉండాలి.

ఆగస్టు 9 – జెండా ఎగరేయడమే కాదు, గిరిజనుల జీవితాల్లో న్యాయం ఎగరేయండి.”










## ప్రధానిని కలిసిన ఏపీ బీజేపీ చీఫ్!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8**

ప్రధాని నరేంద్ర మోదీని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఈ రోజు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై రోడ్ మ్యాప్ను వివరించారు. అనంతరం ప్రధాని పార్టీ అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చినట్లు మాధవ్ తెలిపారు.



## తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి స్పోర్ట్స్ అకాడమీలపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



నివాస్ న్యూస్ ప్రతినిధి. హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా అభివృద్ధి లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా అకాడమీలు మరియు క్రీడా పాఠశాలలపై సమీక్షా సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు:

టీపీసీసీ కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.


## ఖాళీ స్థలం ఉన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదివ్యాంగుల కుటుంబం ఆవేదన




నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖాళీ స్థలము ఉన్నా కూడా తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని అమరచింత మునిసిపాలిటీ ఎనిమిదవ వార్డుకు చెందిన ఆలియా, కిషన్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆ కుటుంబాన్ని కలిశారు. ఖాళీ స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు వస్తుందని దరఖాస్తు చేశామని అయినప్పటికీ తమకు ఇల్లు మంజూరు కాలేదని హాలియా దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా కుతుబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని 4000 ఆసరా పింఛను వికలాంగులకు 6000 ఇస్తామని ప్రకటనలు గుప్పిస్తూ ఆచరణలో మాత్రం ఇలాంటి వారికి ఇండ్లు పింఛన్లు మంజూరు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కేంద్రంలో అర్హులైన వారు చాలామంది ఉన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వార్డుల్లో తిరిగి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఈ విషయంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తావని ఆయన హెచ్చరించారు.

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదుల చేత కలెక్టర్, సబ్ కలెక్టర్లకు రాఖీ పండుగ



నివాస్ న్యూస్ పాల్వంచ

రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా,కొత్తగూడెం బార్ అసోసియేషన్‌కు చెందిన మహిళా న్యాయవాదులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కి మరియు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ లకు సోదరభావంతో రాఖీ కట్టారు.కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో,బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ న్యాయవాది,జూనియర్ మహిళా న్యాయవాదులు ఆర్తి మక్కడ్,నకరికంటి ఉమా, యాస మౌనిక,అరుణలత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు మంత్రి లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

మహిళలకు ఎంతో ప్రత్యేకమైనది వరలక్ష్మి వ్రతం. వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటున్నా మంత్రి నారా లోకేష్

## బీజేపీలోకి 5 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..!

### టీబీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్లో ఉన్నారని చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరు, వారు పార్టీలో చేరే తేదీలను కూడా త్వరలో వెల్లడిస్తామన్నారు. దీంతో రాంచంద్రరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

## హెచ్ వై డి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి గువ్వల బాలరాజు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

10న ఉదయం 10 గంటలకు బీజేపీలో చేరుతున్నా నల్లమల్ల ప్రాంతంలో బీజేపీ జెండా ఎగరవేస్తా బీజేపీ మంచి విధానాలతో ముందుకెళ్తోంది-గువ్వల బీజేపీ జెండాను ఇంటింటికీ తెసుకెళ్తా-గువ్వల


## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

పీఎం.ఉజ్వల యోజన కొనసాగించాలని నిర్ణయం త్రిపుర, అసోం రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ రూ.7250 కోట్ల చొప్పున కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ రూ. 4250 కోట్లు గ్రాంట్ గా ఇవ్వనున్న కేంద్రం సాంకేతిక విద్య కోసం రూ.4200 కోట్లు ప్రకటన పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కాలేజీల అప్ గ్రేడ్ కు నిర్ణయం

## హిమాయత్‌సాగర్‌కు వరద ఉధృతి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 8

నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల మూసీ పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరిక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన.

## 'బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి'

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమలాపురం : అమలాపురం విద్యానిధి కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ కె.శంకర్, కె.ప్రణీత్‌సాయి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యానిధి కళాశాల విద్యార్థిని ఆత్మహత్య అత్యంత బాధాకరమన్నారు. కార్పొరేట్ చదువుల్లో విద్యార్థుల మరణాలు కొత్త కాదని భవిష్యత్తులో ప్రభుత్వం వీటిని నియంత్రించే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేట్ విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలన్నారు. విద్య, నిర్బంధ విద్యకు మధ్య తేడా ఉందని, కార్పొరేటర్ కళాశాలలు విద్యార్థులను నిర్బంధించి మార్కులు రావాలని వేధింపులకు గురిచేస్తూ వారి మరణాలకు కారణం అవుతున్నా యని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోపిడీ చేస్తున్నటువంటి కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఆరోగ్య, మానసిక పరిస్థితులను పట్టించుకోవడం లేదన్నారు.

## ఆగస్టు 12 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి....



హనుమకొండ జిల్లా ఆగస్టు 8 నివాస్ న్యూస్ ప్రతినిధి:- తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆగస్టు 9 న గిరిజన తెగలు తమ హక్కుల కోసం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తండాలు, మండల కేంద్రాల్లో ఆగస్టు 9 నుండి 13 వరకు జరుగుతున్న జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం హనంకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పల్లకొండ శ్రీకాంత్, వి వీరన్న నాయక్ లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి.వీరన్న నాయక్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చి. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి,గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదించిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర మతాల ప్రభావం వలనా తరతరాలుగా గిరిజను కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి,భాష,ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలన్నారు.ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు గిరిజనులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు. సిద్దు లాలూ డీజే లాలూ తిరుపతి రమేష్ వీరన్న శారదా నముకు లలిత జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న నాయక్ తెలంగాణ గిరిజన సంఘం తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలి

### మక్తల్ మండల తాహసిల్దార్ కి మెమోరాండం అందజేత

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. చలో రుద్ర సముద్రం కు పిలుపునిచ్చి గ్రామానికి వేల మందిని తరలించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతాం ప్రజా సంఘాలు అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్, ఎమ్మార్పీఎస్, కే ఎన్ పి ఎస్, బి ఎస్ ప ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రుద్ర సముద్రం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని మక్తల్ మండల తహసిల్దార్ కి మెమోరాండం అందజేత ఈ సందర్భంగా ఎమ్మార్వో తో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రుద్ర సముద్రం గ్రామంలోని బస్ స్టాప్ చౌరస్తాలో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గత అర్ధరాత్రి కరెంటు లేని సమయంలో కొంతమంది గుర్తు తెలియని దుండగులు చూపుడు వేలును,కళ్లద్దాలు,మొహం మరియు తల మీది భాగాలను విరగొట్టి, ధ్వంసం చేశారని,గతంలో కూడా 2 సార్లు ఇదే మాదిరిగా అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారని తెలిపారు. గతంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోలీసులకు, అధికారులకు,పిర్యాదు చేసినప్పటికి ఎలాంటి రక్షణ చర్యలను గానీ,సీసీ కెమెరాలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. అదేవిధంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వారం రోజుల్లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి,అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని లేనియెడల చలో రుద్ర సముద్రంవంటి కార్యక్రమాలకు



పిలుపునిచ్చి రాష్ట్రవ్యాప్తంగా వేల మందిని గ్రామానికి తరలించి ధర్నా, రాస్తారోకో వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది తహసిల్దార్ వెంటనే పోలీసులకు మరియు పై అధికారులకు విషయాన్ని తెలియజేసి చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో అంబేద్కర్ జన సంఘం,మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్,ఎమ్మార్పీఎస్ జీర్గల్ నగేష్ మాదిగ,బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్, కే ఎన్ పి ఎస్ విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సలహాదారులు డిహెచ్జి పోలప్ప, అంబేద్కర్ యువజన సంఘం ఉప్పరపల్లి అధ్యక్షులు బాలకృష్ణయ్య, అంబేద్కర్ యువజన సంఘం రుద్రసముద్రం అధ్యక్షులు రాములు, రుద్ర సముద్రం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మారుతీ, నరసింహులు,జనార్ధన్, ఆంజనేయులు,రామలింగప్ప, నాగరాజు, శివకుమార్,విష్ణు,రోహిత్,హరీష్ రాజు, శివలింగప్ప, ఆనంద్,రాము, చిన్న, రామలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సంపాదనతో దొరకని సంతృప్తి సాయం చేస్తేనే లభిస్తుందిసీఎం చంద్రబాబు

**విజయవాడలో పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశం**
**పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వ్యాపారవేత్తలకు పిలుపు**
**సంపాదనతో కలగని సంతృప్తి సాయం చేస్తే వస్తుందని ఉద్ఘాటన**
**ప్రభుత్వ సంక్షేమానికి తోడుగా దత్తత కుటుంబాల్లో నైపుణ్యాలు పెంచాలని సూచన**
**సీఎం పిలుపుతో కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు**
**సాయం చేసేందుకు ఆసక్తి ఉన్న వారి కోసం కో-స్పాన్సర్ విధానం ప్రకటన**

విజయవాడ నివాస్ న్యూస్ ఆగస్టు 8

సంపాదనతో లభించని అసలైన సంతృప్తి, సమాజానికి సాయం చేసినప్పుడే కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టమని అడిగానని, ఇప్పుడు పెట్టుబడులతో పాటు పేదలకు అండగా నిలవాలని కోరుతున్నానని ఆయన పేర్కొన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేట్ హెూటల్‌లో గురువారం 'పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ పావర్టీ ఎరాడికేషన్' (పీ4) కార్యక్రమంపై పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులుగా మారి పేద కుటుంబాల అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సంస్కరణలు చూశాను. కానీ పీ4 కార్యక్రమం ఇస్తున్న తృప్తి మరేదీ ఇవ్వడం లేదు. ఆర్థిక సంస్కరణల ఫలాలను కొందరు అందుకుని ఉన్నత స్థాయికి చేరారు, మరికొందరు వెనుకబడిపోయారు. ఇప్పుడు ఆ అసమానతలను తొలగించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఉన్నత స్థితిలో ఉన్నవారు చేసే చిన్న సాయం కూడా, పేదరికంలో ఉన్నవారికి అతిపెద్ద భరోసా ఇస్తుంది," అని వివరించారు.

ప్రభుత్వానిది సంక్షేమం, మీది బాధ్యతాయుత సాయం

మాటలతో కాకుండా చేతల్లో చేసి చూపించాలనే ఉద్దేశంతో తాను స్వయంగా 250 కుటుంబాలను దత్తత తీసుకున్నానని చంద్రబాబు తెలిపారు. "ప్రభుత్వం తరఫున పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉ




చిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ప్రభుత్వ సాయానికి తోడుగా మీరు కూడా బాధ్యత తీసుకుని దత్తత కుటుంబాల్లో నైపుణ్యాలను పెంచడం ద్వారా వారి ఆదాయం రెట్టింపు అయ్యేలా చూడాలి," అని ఆయన కోరారు.

సీఎం పిలుపుకు భారీ స్పందన

చంద్రబాబు పిలుపునకు సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ఎన్నారైల నుంచి విశేష స్పందన లభించింది. ప్రకాశం జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్త మోహన్ రెడ్డి ఒకేసారి 729 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చారు. పలువురు ఎన్నారైలు, స్థానిక వ్యాపారవేత్తలు వందలాది కుటుంబాలను, పాఠశాలలను దత్తత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్థికంగా సాయం చేయలేని వారు తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాలను పంచేందుకు వీలుగా 'కో-స్పాన్సర్' విధానాన్ని కూడా తీసుకువస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

# రాఖీ పౌర్ణమి విశిష్టత మరియు చరిత్ర రాష్ట్ర నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ ప్రకాష్ జాదవ్...

**ఖమ్మం జిల్లా ఆగస్టు, 08 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

మన హిందు సాంప్రదాయం ప్రకారం శ్రావణమాసంలో రాఖీ-పౌర్ణమి జరుపుకుంటారు. ఉత్తర భారదేశంలో రాఖీ-పౌర్ణమిని రక్షాబంధన్ గా పేర్కొంటారు. సోదరి తన సోదరుడికి పూర్తి సంవత్సరం అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయం చేకూరాలని చెల్లెలు అన్నయ్యకు రాఖీ కడుతుంది. రాఖీ కట్టిన సోదరికి జీవితాంతం నేను నీకు రక్షణగా ఉంటానని సోదరుడు సోదరికి ఇచ్చే భరోసాగా భావించే పండుగ ఇది.

శ్రావణమాసంలో వచ్చే పూర్ణిమను శ్రావణ పూర్ణిమ లేక జంధ్యాల పూర్ణిమ అంటారు. దీన్నే రాఖీ లేక రక్షాబంధన్ పండుగగా కూడా పిలుస్తూ ఉంటారు. అన్నాచెల్లెళ్ళు లేదా అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఉత్తర పశ్చిమ భారతదేశాలలో వైభవంగా జరుపుకునే ఈ పండుగను ప్రస్తుతం తూర్పు, దక్షిణ ప్రాంతాలను కలుపుకొంటూ దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే ఈ పండుగ రోజున జంధ్యాలు ధరించే వారు నూతన జంధ్యాలు ధరిస్తారు. ఇదే రోజున బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీతధారణలు చేసి విద్యార్థులకు వేద పఠనం ప్రారంభిస్తారు. వేదపండితులు వేదాలను వల్లెవేయడం అంటే ఆ వృత్తిని ప్రారంభించడం ప్రారంభబుక్కును చివరిబుక్కును ఇదే రోజున పఠించడం చేస్తారు.

ఈ విధంగా కాలక్రమంలో రక్షాబంధన్ లేక రాఖీ పండుగగా ప్రాచుర్యం పొందిన శ్రావణ పూర్ణిమ నాడు ఈ దిగువ మంత్రాన్ని పఠిస్తూ సోదరి సోదరునకు భార్య భర్తకు ఈ రక్షాబంధన కడుతూ వుంటారు. పూర్వం యుద్ధానికి వెళ్ళే వీరునికి విజయం ప్రాప్తించాలని ఆశిస్తూ ఈ రక్షాబంధనను కట్టే వారని పురాణాలు చెబుతున్నాయి.

యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః
తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల
రాఖీ వెనుక ఎంత చరిత్ర ఉందో తెలుసుకోగలరు
దేవేంద్రుడు వృతాసురుడనే రాక్షసునితో యుద్ధం

పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం నేడు రాఖీ పండుగ గా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

ద్రౌపది శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది శ్రీకృష్ణుడికి అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

మహావిష్ణువు, బలిచక్రవర్తి

ఓసారి రాక్షస రాజైన బలి చక్రవర్తి భూమిని ఆక్రమిస్తాడు. దానవుల నుంచి




మనుషులను కాపాడటానికి విష్ణుమూర్తి వైకుంఠాన్ని, లక్ష్మీదేవిని వదిలి భూమి మీదకి వస్తాడు. అప్పుడు లక్ష్మీదేవి ఒక బ్రాహ్మణ యువతి రూపంలో రాక్షస రాజైన బలి చక్రవర్తి దగ్గరికి వెళుతుంది. శ్రావణపౌర్ణమి రోజు బలి చక్రవర్తికి పవిత్రదారాన్ని చేతికి కట్టి, తానెవరో చెపుతుంది. తన భర్తని ఎలాగైనా తిరిగి వైకుంఠానికి పంపించాలని కోరుతుంది. అప్పుడు బలి ఆమె కోసం తన రాజ్యాన్ని వదిలి, మనుషులకు విముక్తి కలిగిస్తాడు. విష్ణుమూర్తిని వైకుంఠానికి వెళ్లమని కోరతాడు.

అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడి కథ

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య 'రోక్సానా' తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్థాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహ సంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చీనాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన సోదరుడిని చంపవద్దని తన భర్త అయిన అలెగ్జాండర్‌ను కోరుతుంది. దీంతో అలెగ్జాండర్ యుద్ధం విరమించుకుంటాడు.

ఇలా ఎన్నో కధలు గాధలు ఈ రాఖీ పండుగ గురించి చెప్పుకుంటారు .ఇది ఒక నమ్మకము తోనూ , ప్రేమతోనూ , అనుబంధముతోనూ కూడుకున్న ఆచారము.

ఆ ఆచారమే ప్రస్తుతం రాఖీ పౌర్ణమిగా, రక్షాబంధన్ గా, యావత్ భారత దేశపు ప్రజలు అందరూ జరుపుకొంటున్నారు....

# రాఖీ పౌర్ణమి విశిష్టత మరియు చరిత్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ అభిమాని పసుపులేటి వినోద్...



ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ఆగస్టు, 08 నివాస్ న్యూస్ ప్రతినిధి:-మన హిందు సాంప్రదాయం ప్రకారం శ్రావణమాసంలో రాఖీ-పౌర్ణమి జరుపుకుంటారు. ఉత్తర భారదేశంలో రాఖీ-పౌర్ణమిని రక్షాబంధన్ గా పేర్కొంటారు. సోదరి తన సోదరుడికి పూర్తి సంవత్సరం అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయం చేకూరాలని చెల్లెలు అన్నయ్యకు రాఖీ కడుతుంది. రాఖీ కట్టిన సోదరికి జీవితాంతం నేను నీకు రక్షణగా ఉంటానని సోదరుడు సోదరికి ఇచ్చే భరోసాగా భావించే పండుగ ఇది.

శ్రావణమాసంలో వచ్చే పూర్ణిమను శ్రావణ పూర్ణిమ లేక జంధ్యాల పూర్ణిమ అంటారు. దీన్నే రాఖీ లేక రక్షాబంధన్ పండుగగా కూడా పిలుస్తూ ఉంటారు. అన్నాచెల్లెళ్ళు లేదా అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఉత్తర పశ్చిమ భారతదేశాలలో వైభవంగా జరుపుకునే ఈ పండుగను ప్రస్తుతం తూర్పు, దక్షిణ ప్రాంతాలను కలుపుకొంటూ దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే ఈ పండుగ రోజున జంధ్యాలు ధరించే వారు నూతన జంధ్యాలు ధరిస్తారు. ఇదే రోజున బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీతధారణలు చేసి విద్యార్థులకు వేద పఠనం ప్రారంభిస్తారు. వేదపండితులు వేదాలను వల్లెవేయడం అంటే ఆ వృత్తిని ప్రారంభించడం ప్రారంభబుక్కును చివరిబుక్కును ఇదే రోజున పఠించడం చేస్తారు.

ఈ విధంగా కాలక్రమంలో రక్షాబంధన్ లేక రాఖీ పండుగగా ప్రాచుర్యం పొందిన శ్రావణ పూర్ణిమ నాడు ఈ దిగువ మంత్రాన్ని పఠిస్తూ సోదరి సోదరునకు భార్య భర్తకు ఈ రక్షాబంధన కడుతూ వుంటారు. పూర్వం యుద్ధానికి వెళ్ళే వీరునికి విజయం ప్రాప్తించాలని ఆశిస్తూ ఈ రక్షాబంధనను కట్టే వారని పురాణాలు చెబుతున్నాయి.

యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః
తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల
రాఖీ వెనుక ఎంత చరిత్ర ఉందో తెలుసుకోగలరు
దేవేంద్రుడు వృతాసురుడనే రాక్షసునితో యుద్ధం

పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం నేడు రాఖీ పండుగ గా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

ద్రౌపది శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది శ్రీకృష్ణుడికి అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

మహావిష్ణువు, బలిచక్రవర్తి

ఓసారి రాక్షస రాజైన బలి చక్రవర్తి భూమిని ఆక్రమిస్తాడు. దానవుల నుంచి మనుషులను కాపాడటానికి విష్ణుమూర్తి వైకుంఠాన్ని, లక్ష్మీదేవిని వదిలి భూమి మీదకి వస్తాడు. అప్పుడు లక్ష్మీదేవి ఒక బ్రాహ్మణ యువతి రూపంలో రాక్షస రాజైన బలి చక్రవర్తి దగ్గరికి వెళుతుంది. శ్రావణపౌర్ణమి రోజు బలి చక్రవర్తికి పవిత్రదారాన్ని చేతికి కట్టి, తానెవరో చెపుతుంది. తన భర్తని ఎలాగైనా తిరిగి వైకుంఠానికి పంపించాలని కోరుతుంది. అప్పుడు బలి ఆమె కోసం తన రాజ్యాన్ని వదిలి, మనుషులకు విముక్తి కలిగిస్తాడు. విష్ణుమూర్తిని వైకుంఠానికి వెళ్లమని కోరతాడు.

అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడి కథ

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య 'రోక్సానా' తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్థాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహ సంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చీనాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన సోదరుడిని చంపవద్దని తన భర్త అయిన అలెగ్జాండర్‌ను కోరుతుంది. దీంతో అలెగ్జాండర్ యుద్ధం విరమించుకుంటాడు ఇలా ఎన్నో కథలు గాధలు ఈ రాఖీ పండుగ గురించి చెప్పుకుంటారు .ఇది ఒక నమ్మకము తోనూ , ప్రేమతోనూ , అనుబంధముతోనూ కూడుకున్న ఆచారము. ఆ ఆచారమే ప్రస్తుతం రాఖీ పౌర్ణమిగా, రక్షాబంధన్ గా, యావత్ భారత దేశపు ప్రజలు అందరూ జరుపుకొంటున్నారు....

# 'బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఆయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# భారీ వాహనాలకు చెక్

రాజోలు : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ - పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో వశిష్ట గోదావరిపై ఉన్న దిండి - చించినాడ వంతెన ప్రమాదంలో ఉందని జాతీయ రహదారుల శాఖ ఇంజినీర్లు గుర్తించారు. బేరింగులు దెబ్బతినడంతో కూలిపోయే ప్రమాదం ఉందని గుర్తించారు. దీంతో దాదాపు మూడు నెలల పాటు భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. కేవలం మూడు టన్నుల లోపు లైట్ వెహికల్స్ మాత్రమే అనుమతి ఉంది. అయితే పరిస్థితిని బట్టి పుర్తిగా వాహనాలను నిలుపుదల చేసే అవకాశం కనిపిస్తుంది. ఈ వంతెన నిర్మాణానికి 1995లో శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో రెండున్నర కిలోమీటర్ల మేర ఈ ప్రీ స్ట్రెస్ కాంక్రీట్ వంతెన (పిఎస్‌సి బ్రిడ్జి)ని 2001 నాటికి పూర్తి చేశారు. దీంతో గోదావరిని దాటేందుకు ప్రత్యక్ష కనెక్టవిటీ రోడ్డు ఏర్పడింది. రెండు జిల్లాల మధ్య రవాణా అభివృద్ధి జరిగింది. సాధారణంగా వంతెన నిర్మించిన 20 ఏళ్లకు బేరింగులను మార్చాల్సి ఉంటుంది. అయితే కోస్తా తీరంలోని ఉప్పునీటి గాలులు, పర్యావరణ మార్పులకు ఈ బేరింగుల్లో సాంకేతిక లోపాలు వచ్చి ముందుగానే బలహీనపడ్డాయి. ఇన్నేళ్ల వరకూ అధికారులు దీన్ని తనిఖీ చేయకపోవడమే నేటి ఈ పరిస్థితికి కారణమని పరిశీలకులు భావిస్తున్నారు. 216 హైవేతో రాకపోకలు ముమ్మరంఆర అండ్ బి నుంచి నేషనల్ హైవేకు ఈ వంతెన బదిలీ కావడం, కత్తిపూడి - ఒంగోలు సాగరమాల 216 జాతీయ రహదారి అందుబాటులోకి రావడంతో రాకపోకలు ముమ్మరం అయింది.


# ముగిసిన బండి సంజయ్ సిట్ విచారణ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8**

గంటన్నర పాటు కొనసాగిన సిట్ విచారణ సిట్ అధికారులకు ఆధారాలు అందించిన బండి సంజయ్ బండి సంజయ్ సిట్ విచారణలో కీలక అంశాలు టి.బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు చెప్పిన సిట్ అధికారులు ఎవరితో ఎంతసేపు మాట్లాడారన్న డేటాను.. బండి సంజయ్‌కి చూపించిన సిట్ అధికారులు మునుగోడు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో మాట్లాడిన డేటా ఇచ్చిన సిట్

# అమెరికాకు భారత్ షాక్. 3.6 బిలియన్ల డీల్ సస్పెండ్





**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 8**

అమెరికా టారిఫ్కు కౌంటర్గా భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. యు.ఎస్ నుంచి 3.6 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ P-81 జెట్ల కొనుగోలు ఒప్పందాన్ని నిలిపివేసింది. 6 P-81 జెట్ల కొనుగోలు కోసం 2.42 బిలియన్ డాలర్లతో 2021లో భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. అయితే ఆ జెట్ల ముడి సరుకులు భారత్ నుంచే ఎగుమతి అవుతాయి. తాజాగా ట్రంప్ సుంకాలతో వాటి ధర భారీగా పెరిగింది. దీంతో జెట్ల డీల్ విలువ 50% పెరిగింది.

# ప్రకృతి ప్రేమికుడు మహమ్మద్ ఆఫాన్ జైదీ ను అభినందించిన జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ బషీర్ జఫర్





**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

ప్రకృతి హరిత దీక్షుడు,ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి మహమ్మద్ ఆఫాన్ జైదీ నీ అభినందించిన జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ బషీర్ జఫర్. శుక్రవారం జమాతే ఇస్లామి హింద్ కార్యకర్తల శిక్షణ కార్యక్రమం ఎంఐ ఫంక్షన్ హాల్ లక్ష్మీదేవి పల్లి భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఖలీద్ బషీర్ జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుల కి మరియు జఫర్,నయీముద్దీన్ ఉపాధ్యక్షులకి, షరీఫ్,జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఫారుక్,జహంగీర్ షరీఫ్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళ్ళు షహనాజ్, సపురా,యాజస్ ఫాతిమా తోపాటు ప్రముఖులకి కార్యకర్తల కి ఆఫన్ జైదీ. 50 రకాల పచ్చని మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపాడు. తన రెండవ ఏటా నుంచి మొక్కలు నాటుతూ.. వివిధ కార్యక్రమాలలో మొక్కలని బహుమతిగా ఇస్తూ ప్రకృతి సేవలు చేస్తున్న ప్రకృతి హరిత దీక్షుడు ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి మహమ్మద్ ఆఫాన్ జైదీ నీ మరియు షేక్ రిషాన్ గౌస్ భాయ్ మనవడును డాక్టర్ ఖలీద్ బషీర్ అభినందిస్తూ ప్రతి ఒక చిన్నారీ కూడా మహమ్మద్ ఆఫాన్ జైది నీ ఆదర్శంగా తీసుకొని, ప్రకృతి సేవలు చేయాలని అతిథులు అన్నారు. మొక్కలే మానవాళికి జీవనాధారం అని..ఈ చిన్నారులని ప్రకృతి సేవలకు చేయుటకు ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రకృతి హరిత దీక్షా వ్యవస్థాపక అధ్యక్షుడు మొక్కల కె ఎన్ రాజశేఖర్ ప్రకృతి ప్రేమికుడు మరియు జైదీ పేరెంట్స్ అమన్,రేష్మ మరియు నానమ్మ తాతయ్య పర్వీన్ ముస్తఫా లను ప్రముఖులు కార్యకర్తలు అభినందించారు అభినందించారు.

# ఏపీలో డ్వాక్రా మహిళలకు గుడ్‌న్యూస్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

ఆగస్టు 8 ఆంధ్రప్రదేశ్ : కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు గుడ్‌న్యూస్ చెప్పనుంది. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉచితంగా ఎగ్ కార్ట్‌లను అందించనుంది. తొలి విడతలో భాగంగా రూ.50 వేల విలువ గల ఎగ్ కార్డులను ఉచితంగా ఇవ్వనుంది. అయితే ప్రభుత్వం అందజేసే ఎగ్ కార్ట్ విలువ రూ.35వేలు కాగా.. దానితోపాటు రకరకాల వంటలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేయనుంది. దీని ద్వారా మహిళలు ప్రతి నెలా రూ.20 వేలు సంపాదించవచ్చని అధికారులు చెబుతున్నారు.



## శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం



**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 8**

తిరుపతి, 2025 ఆగస్టు కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామి, అమ్మవార్లను మేల్కొల్పి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయ ఊంజల మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు. అనంతరం శ్రీ వరలక్ష్మీ వ్రతం మహత్యాన్ని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## సృష్టి కేసులో తీగ లాగితే డొంక కదులుతుంది!



**సికింద్రాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 8**

సికింద్రాబాద్ సృష్టి,ఫెర్టిలిటీ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తుంది, ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య 24 కు చేరింది, పోలీసులు దర్యా ప్తును మరింత ముమ్మరం చేశారు విచారణలో భాగంగా అక్రమాల సృష్టికి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. వైద్య వర్గాల్లో 'సృష్టి' ఫెర్టిలిటీ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పెంచింది. తాజాగా ఈ కేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కేజీహెచ్,కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం.ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ. 20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను రూ. 5 లక్షలకు కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ. 50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఫిరాయింపులపై స్పీకర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 31, 2025లోపు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించామని, వారు సమయం కావాలని కోరినట్టు తెలిపారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో కొత్త ఫీచర్లు స్నాప్‌మ్యాప్ ఇప్పుడు ఇన్‌స్టాలో!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 8**

ఇంటర్నెట్ డెస్క్ మెటాకు చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ కొత్త ఫీచర్లను తీసుకొచ్చింది. , రీపోస్ట్, ఫ్రెండ్స్ ట్యాబ్, స్నాప్ మ్యాప్ వంటి మూడు ఫీచర్లను ప్రవేశపెట్టింది. , పోస్టుల రీచ్ పెరిగేందుకు రీపోస్ట్ , మీ ఫ్రెండ్స్ ఫీడ్‌లో వచ్చే రీల్స్‌ను మీరు చూసేందుకు ఫ్రెండ్స్ ట్యాబ్, స్నాప్‌చాట్‌లోని స్నాప్‌మ్యాప్ తరహాలో ఇన్‌స్టా కూడా మ్యాప్ ఫీచర్‌ను తీసుకొచ్చింది.

రీపోస్ట్ ఫీచర్

ఈ ఫీచర్‌తో ఇతరులు షేర్ చేసిన రీల్స్, పోస్టులను తామే పోస్ట్ చేసినట్లు రీపోస్ట్ చేయొచ్చు. , ఇలా చేయడం వల్ల ఆ కంటెంట్ మన పోస్టుల్లోనూ కనిపిస్తుంది. , వాటిని మన ఫాలోవర్స్ కూడా చూడొచ్చు. , రీపోస్ట్ చేసిన రీల్స్, పోస్టులు యూజర్ ప్రొఫైళ్లలో ప్రత్యేక ట్యాబ్‌లో కనిపిస్తాయి. , వాటికి సంబంధించి అధికారిక హోక్రెడిట్ మాత్రం అసలు కంటెంట్ క్రియేటర్‌కే చెందుతుంది. , రీల్స్, పోస్టుల కింద లైక్స్, కామెంట్స్ పక్కనే ఈ రీపోస్ట్ ట్యాబ్‌ను చేర్చారు. , దానిపై క్లిక్ చేస్తే చాలు రీపోస్ట్ అయిపోతుంది. , మనం రీపోస్ట్ చేసిన వాటికి సొంతంగా క్యాప్షన్ పెట్టొచ్చు, ఫ్రెండ్స్‌ను ట్యాగ్ చేయొచ్చు. , ఈ ఫీచర్ వల్ల పోస్ట్‌లకు రీచ్ వచ్చే అవకాశం ఉంది.

ఫ్రెండ్స్ ట్యాబ్

ఇన్‌స్టాలో రీల్స్ ఐకాన్‌పై క్లిక్ చేయగానే స్క్రీన్‌పైన భాగంలో ఫ్రెండ్స్ ట్యాబ్ కనిపిస్తుంది. , దానిపై టాప్ చేస్తే చాలు మీ మిత్రులు చూసిన లేదా రియాక్ట్ అయిన రీల్స్ కనిపిస్తాయి. , ఇది బ్లెండ్స్ ఫీచర్ ఆధారంగా కూడా పనిచేస్తుంది. , యూజర్లు తమ లైకులు, కామెంట్లు ఇతరులకు కనిపించకుండా ప్రైవసీ సెట్టింగ్స్ మార్చుకోవచ్చు. , రీల్స్, పోస్ట్‌లపై వచ్చే ఇతరుల యాక్టివిటీ బబుల్స్‌ను మ్యూట్ చేసుకోవచ్చు.

ఇన్‌స్టా మ్యాప్ ఫీచర్

స్నాప్‌చాట్‌లోని మ్యాప్‌ను అనుసరించి ఈ యాప్ తన కొత్త ఇన్‌స్టాగ్రామ్ మ్యాప్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. , దీంట్లో మన ఫాలోవర్స్ లొకేషన్ చూడొచ్చు. , ఈ లొకేషన్ షేరింగ్‌ను ఎప్పుడైనా ఆఫ్ చేసుకోవచ్చు. , యాప్ ఓపెన్ చేసినప్పుడల్లా లొకేషన్ అప్‌డేట్ అవుతుంది. , ఇది డిఫాల్ట్‌గా ఆఫ్‌లో ఉంటుంది. , కావాలనుకుంటే ఓపెన్ చేసుకోవచ్చు. , ఈ మ్యాప్‌లో వినియోగదారులు ఫాలో అవుతున్న వారు వివిధ ప్రదేశాల్లో చేసిన కంటెంట్ కూడా కనిపిస్తుంది.

వీటిల్లో రీపోస్ట్, ఫ్రెండ్స్ ట్యాబ్ ఫీచర్లు ప్రస్తుతం అందుబాటులో ఉండగా.. , ఇన్‌స్టా మ్యాప్ ఫీచర్ మాత్రం భారత్ యూజర్లకు ఇంకా అందుబాటులోకి రాలేదు. , ఈ ఫీచర్ ప్రస్తుతం అమెరికాలో అందుబాటులో ఉంది. , వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడంతో పాటు మిత్రుల మధ్య కంటెంట్ షేరింగ్, ఇంటరాక్షన్‌ను పెంచేలా ఈ ఫీచర్లను రూపొందించారు.

## రూ.35.5 కోట్ల బిల్లులకు రూ.5 కోట్ల లంచం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 8**

రిటైర్మెంట్కు సిద్ధమైన గిరిజన సంక్షేమశాఖ ENC సబ్బవరపు శ్రీనివాస్ రూ. 5కోట్ల లంచం డిమాండ్ చేస్తూ విజయవాడలో ఏసీబీకి పట్టుబడ్డారు. రూ. 25లక్షలు అడ్వాన్స్ తీసుకునే వేళ అరెస్ట్ చేశారు. 2014లో అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆయనపై ఇది మూడోసారి ఏసీబీచర్య. రూ. 35. 5కోట్లబిల్లుల మంజూరుకు లంచంకోరినట్లు ఆరోపణ.

## సీఎస్ ను కలిసిన హరీష్ రావు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్8**

సీఎస్ రామకృష్ణారావును బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఈ రోజు సచివాలయంలో కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను తమకు అందించాలని కోరారు. ఇందుకోసం కేసీఆర్, తన తరఫున రెండు వినతీ పత్రాలు అందించారు. హరీష్ వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

## రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఇసుక లారీలు

### నిద్రమత్తులో తోగిసిలాడుతున్న అధికారులు






**మంగపేట ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 8:**

ములుగు జిల్లా మంగపేట మండలం చుంచుపల్లి, రమణక్కపేట ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌లలో తప్పిదాల వల్ల రోడ్డు రాకపోకలు తీవ్రంగా అంతరాయానికి గురవుతున్నాయి. ఇసుక లోడింగ్ కోసం వెళ్లే లారీలకు పార్కింగ్ స్థలాలు కేటాయించని క్వారీ నిర్వాహకులు, నిబంధనలు పాటించని విధంగా పని చేస్తున్నారు. దాన్ని నిర్లక్ష్యంగా చూస్తున్న అధికారులు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వహించడంలో విఫలమవుతున్నారు. ఈ అనిశ్చితి వల్ల రోడ్డు మీద నిలిచిపోతున్న లారీలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడమే కాకుండా, పెరుగుతున్న ప్రమాదాలు కూడా సృష్టిస్తున్నాయి. రోడ్డు మీద నిలిచిన భారీ లారీలను చూడటం ద్వారా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితి పలు సార్లు దురదృష్టకరమైన రోడ్డు ప్రమాదాలకు కారణమవుతోంది. ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తక్షణమే జిల్లా అధికారులు చొరవ తీసుకుని, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని మరియు సరైన నిబంధనలను అమలు చేయాలని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అలాగే, క్వారీ నిర్వాహకులు పట్ల కఠిన చర్యలు తీసుకోవడం కూడా అనివార్యం.

ఇది కేవలం రాకపోకల పరిరక్షణకే కాదు, ప్రజల ప్రాణాల రక్షణకూ ముఖ్యమైన విషయం. ఈ తరహా ఘటనలు దాచిపెట్టి వేచి ఉండడం ఒక దూరదర్శి పద్ధతి కాదు. ప్రజల భద్రత కోసం జిల్లా అధికారులు వెంటనే స్పందించి, ఇలాంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఈ విషయం మనస్ఫూర్తిగా గుర్తించాలి.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 8**

విశేషంగా ఆకట్టుకున్న అష్టలక్ష్మీ మండపం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు.

ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు.

భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియు చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు.తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది.

ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు.

ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు.

మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు.

ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా టిటిడికి చెందిన 52 ఆలయాల్లో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల



కుంకుమ ప్యాకెట్లు, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తక ప్రసాదాలను అందించామన్నారు.

భక్తులను విశేషంగా అకట్టుకున్న వ్రత మండపం

టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 40 మంది సిబ్బంది, 3 టన్నుల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల 30 వేల కట్ ఫ్లవర్స్ తో మూడు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

ఇందులో బత్తాయి, ఆపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. మండపం

పైభాగంలో గజ లక్ష్మీ అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మి మూర్తులతో, రోజాలు, తామరపూలు లాంటి రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు తెలిపారు.

భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో, పుష్కరిణి వద్ద, వాహన మండపం వద్ద, ఫైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్ వద్ద కలిపి 5 ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

స్వర్ణరథోత్సవం

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, శ్రీ జి.భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ,

ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్,

విజివోలు సురేంద్ర, రాంకుమార్ , ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రతిభకు ప్రోత్సాహం

### ఉట్నూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చేతులమీదుగా ల్యాప్‌టాప్ పంపిణీ

ఉట్నూరు ప్రతినిధి : నివాస్ న్యూస్, ఆగస్టు 8ఉట్నూరు మండలంలోని గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా శుక్రవారం ల్యాప్‌టాప్ పంపిణీ చేశారు. ఉన్నత విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్సాహం కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. జైనూర్ మండలం, శివనూర్ గ్రామానికి చెందిన రాథోడ్ పవన్‌కు, ఆయన తల్లిదండ్రుల సమక్షంలో, జేఈఈ మెయిన్స్ చదువుల కోసం ప్రత్యేకంగా ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ం "గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభను చాటుతూ




ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకొని పట్టుదలతో సాధించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతిగా తెలంగాణ నేత లక్ష్మణ్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

భారత ఉపరాష్ట్రపతిగా తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ లక్ష్మణ్ పేరు వినపడుతోంది. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి రేసులో డాక్టర్ లక్ష్మణ్ ముందున్నారు. ప్రస్తుతం లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డు మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నారు.

# మతం దాచి పెళ్లి చేసుకుంటే ఇకపై చెల్లదు 10ఏళ్ల జైలు శిక్షప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 8

మత మార్పిడిలపై హరియాణా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు హరియాణా చట్టవ్యతిరేక మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022ను పాటించాలని జిల్లా కలెక్టర్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం మతాన్ని దాచి చేసుకున్న పెళ్లి చెల్లదు. ఇంకా చట్టరీత్యా విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీంతో పాటు వివాహం కోసం జరిగే మతమార్పిడిని ఈ చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు శిక్షలు విధిస్తారు. అవేంటంటే

చట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా

మతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు.

ఎస్సీ, ఎస్టీకి చెందిన మైనర్ లేదా ఇతర వ్యక్తులను మతం మారిస్తే 4-10 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ.3 లక్షల జరిమానా

సామూహిక మత మార్పిడి (ఇద్దరికి మించితే) 5-10ఏళ్ల జైలుశిక్ష, సుమారు రూ.4 లక్షల జరిమానా

చట్ట వ్యతిరేక మత మార్పిడి ద్వారా జన్మించే శిశువును చట్టబద్ధంగానే పరిగణిస్తారు. అయితే, పిల్లల వారసత్వ హక్కులు మాత్రం మతం ఆధారంగా కాకుండా సాధారణ వారసత్వ హక్కులు వర్తిస్తాయి.

చట్టం ప్రకారం మత మార్పిడి ఎలా?

మతం మారాలని భావిస్తున్న వ్యక్తి మొదటగా డిప్యూటీ కమిషనర్ ఎదుట సంబంధిత డిక్లరేషన్ ఫారమ్ను నింపాలి. ఒకవేళ మతం మారే వ్యక్తి మైనర్ అయితే, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఫారమ్ బీ నింపాలి. మత పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో మార్పిడి జరుగుతుంటే అందుకు సంబంధించిన వివరాలను ముందుగానే ఫారమ్ సీ ద్వారా అందించాలి. ఆ తర్వాత వీటిని పరిశీలించి డిప్యూటీ కమిషనర్ నోటీసులు జారీ చేస్తారు.

మత మార్పిడిని ఎలా ఆపాలి?

నోటీసులు జారీ చేసిన తర్వాత ఎవరైనా 30 రోజుల లోపు డిప్యూటీ కమిషనర్కు అభ్యంతరాలు తెలపాలి. గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తారు. మత మార్పిడి బలవంతంగా, మోసపూరితంగా జరిగినట్లు తేలితే దీనిని రద్దు చేస్తారు. అయితే, ఎవరి మత స్వేచ్ఛను అడ్డుకోమని ప్రభుత్వ ఉద్దేశం కాదని, దీని పేరిట చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమేనని తెలిపింది.

# బండి సంజయ్కు కేటీఆర్ డెడ్లైన్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 8

ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పట్ల కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. బండి తన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని.. 48 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే లీగల్ నోటీసులు పంపిస్తామని హెచ్చరించారు. రాజకీయ ఉనికి కోసం ఇంకెన్నాళ్లు ఇలా రోడ్లపై చౌకబారు విమర్శలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తి కేంద్ర మంత్రిగా ఎలా కొనసాగుతున్నారో అర్థం కావడం లేదన్నారు.

# సమస్యల నడుమ దళిత వాడి

నివాస్ న్యూస్ ప్రతినిధి

మామిడికుదురు : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనంతా సుపరిపాలనగా సాగిపోయింది. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని కూటమి నేతలు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ప్రచారం చేస్తున్నారు. అయితే మండలంలోని పలు దళిత వాడలు పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పట్టేవిగా దర్శనం ఇస్తున్నాయి. మండలంలోని బి.దొడ్డవరం సిద్ధార్థనగర్లోని ఎస్సి సామాజికవర్గం నివసించే ప్రాంతానికి పక్కా రహదారి సౌకర్యం లేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు దశాబ్దాలుగా తమ ప్రాంతాన్ని పట్టించుకునే పాలకుడే కరువయ్యారని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా సిసి రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే పదేళ్ల క్రితం పాటు రేవుపై కాలిబాట వంతెన నిర్మించారు. దీనికి ఇరువైపులా అప్రోచ్ రోడ్డును గాలికి వదిలేశారు. ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వంతెన వరకు సుమారు 200 మీటర్ల మేర రైతుల నుంచి భూసేకరణ కోసం నాటి ఆర్డిఓ వసంతరాయుడు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.


# తిరుపతిలో ముంతాజ్ హెూటల్‌కు భూకేటాయింపుల రద్దు




తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 8

20 ఎకరాలు భూమి కేటాయించిన గత వైసీపీ ప్రభుత్వం భూకేటాయింపులు రద్దు చేయాలని ధార్మిక సంస్థల ఫిర్యాదులు తాజాగా రద్దు చేస్తూ ఏపీ పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ.

# 14 మంది ఐపీఎస్ లకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు తయారుచేసిన ఏపీ ప్రభుత్వం



(TO BE PUBLISHED IN THE GAZETTEE OF INDIA PART-I SECTION II)
F. No. I-14011/01(A)/2025-IPS-I (E) (I)
Government of India
Ministry of Home Affairs

Kartavya Bhavan-03, New Delhi,
Date: 08.08.2025

**NOTIFICATION**

In exercise of the powers conferred by sub-rule (1) of rule 9 of the Indian Police Service (Recruitment) Rules, 1954, read with sub-regulation (1) of regulation 9 of the Indian Police Service (Appointment by Promotion) Regulations, 1955, the President is pleased to appoint the following members of Andhra Pradesh Police Service to the Indian Police Service against vacancies determined by Government of India for Select List Year 2024 and to allocate them to the Andhra Pradesh Cadre under sub-rule (1) of the rule 5 of the Indian Police Service (Cadre) Rules, 1954:-

**Select List 2024**

| Sl. No. | Name of the Officer (S/Smt.) | Date of Birth |
|---|---|---|
| 1. | B. Lakshminarayana | 01.06.1979 |
| 2. | K. Eswara Rao | 03.08.1983 |
| 3 | K. Choudeswari | 19.04.1974 |
| 4. | E. Supraja | 10.08.1979 |
| 5 | K. V. Srinivasa Rao | 08.05.1970 |
| 6 | K. Lavanya Lakshmi | 08.05.1985 |
| 7 | A. Suresh Babu | 31.07.1976 |
| 8 | D. Himavathi | 11.07.1983 |
| 9 | K. Lata Madhuri | 26.07.1977 |
| 10 | P. Venkataratnam | 18.01.1969 |
| 11 | K. Krishna Prasanna | 14.06.1979 |
| 12 | M. Sattibabu | 05.06.1973 |
| 13 | Karimullah Sharief | 24.08.1977 |
| 14 | P. Srinivas | 25.12.1978 |

2. The aforesaid officers will remain on probation for one year as per rule of Indian Police Service (Probation) Rules, 1954 and the officers will obtain induction training as per sub rule 5(4) of Indian Police Service (Probation) Rules, 1954 as amended dated 10.05.2011.

(Sanjeev Kumar)
Under Secretary to the Government of India
Tel . 011-2401 0120

To
The Manager,
Govt. of India Press,
Minto Road, New Delhi-110064

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు చెందిన 14మందికి ఐపీఎస్ లుగా పదోన్నతి కల్పిస్తూ. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు..

# ముగిసిన బండి సంజయ్ సిట్ విచారణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

బిజెపినేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సిట్ విచారణ ముగిసింది. గంటన్నర పాటు సిట్ విచారణ జరిగింది. సిట్ అధికారులకు బండి సంజయ్ ఆధారాలు అందించారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ అధికారులు చెప్పారు. ఎవరితో ఎంతసేపు మాట్లాడారన్న డేటాను బండి సంజయ్‌కు అధికారులు వివరించారు. మునుగోడు, హుజురాబాద్ ఉపఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో మాట్లాడిన డేటాను సిట్ ఇచ్చింది.

# అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో మాజీ మంత్రి జోగి రమేష్‌కు బిగుస్తున్న ఉచ్చు



విజయవాడ నివాస్ న్యూస్ ఆగస్టు 8

జోగి రమేష్ ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ చేయించుకుని అమ్మేసిన భూములు.. అగ్రిగోల్డ్‌కి చెందినవేనని రెవెన్యూ, ఏసీబీ శాఖల నివేదికలు.. రెండు శాఖల తనిఖీల్లో గుర్తించిన అంశాలతో కూడిన నివేదికను సీఐడీకి అందజేత.

# "అన్న -చెల్లి రాఖీ బంధం

రక్తబంధాల రాగమాలిక
శ్రావణ పౌర్ణమి రేయి !
చంద్ర చుక్కలు ముత్యాల్లా జారుతుంటే,
చెల్లి చేయి అన్న మణికట్టుపై జారిన దారమది -
ప్రేమ ప్రతిజ్ఞ, రక్షణ శపథం, హృదయస్పందనల స్వరరాగం.
రాఖీ మహిమ - అనురాగ సారం
రాఖీ కేవలం ఒక దారమా? కాదు
చెల్లి నమ్మకపు గంతు, అన్న భుజములపై కవచం
ఇది ఆర్థిక లావాదేవీ కాదుగాని,
రక్తబంధాల పవిత్ర ముద్ర
ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ మాటల్లో
"ఈ బంధం సాక్షాత్తు బ్రహ్మస్వరూపం, జీవన సుగంధం"

హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 8

వృద్ధుల వాక్యాలు - భావ రత్నాలు
వేమన పదం:
"అన్న దమ్ముల మనసు గింజలోన నూనె వంటిది
దాన్ని తీయక వాడితే చెల్లెల జాబిల్లే"
శ్రీశ్రీ స్వరం:
"రాఖీ ముడివేసే వేళలో
కన్నీటి ముత్యం, నవ్వుల దీపం కలుస్తాయి
కాలం చెరపలేని, హృదయం విడవలేని
బంధపు అక్షరాలు రాయబడతాయి"
ఆధునిక కాలపు ఆందోళన
నేటి తరంలో ఈ బంధం విలువను డబ్బుతో
తూకం వేయడం బాధాకరం
రాఖీ పౌర్ణమి ఉద్దేశం - ప్రేమ, విశ్వాసం, పరస్పర రక్షణ
ధనంతో కొలవలేనిది
చుంచు కుమార్ హెచ్చరిక:
"కలియుగపు కలుషిత గాలులు
అన్న -చెల్లెల అనుబంధాన్ని తాకనివ్వకండి"
వారసత్వ ప్రతిజ్ఞ
రాఖీ పౌర్ణమి కేవలం పండుగ కాదు - ఇది




సంస్కృతి, పరంపర, తరం తరాల విశ్వాస పతాకం
అన్నకు చెల్లి, చెల్లికి అన్న
జీవిత మార్గంలోని అడ్డుగోడలు తొలగించే వెలుగుదీపం
ఈ బంధం నిలబడితేనే
మానవత్వం సజీవంగా ఉంటుంది
"రాఖీ ముడి సడలదు
హృదయానికి వేసిన గంతు అది,
కాలం తెంచలేని, ప్రేమ తగ్గించలేని శాశ్వత సత్యం"

# జయహెూ గద్దరన్నా..!

విప్లవగాయకునికి అక్షర నివాళి..!
యావత్ సమాజాన్ని మేల్కొల్పిన పాటవలి
చుంచు కుమార్ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ ప్రతినిధినివాస్ న్యూస్ ఆగస్టు 8

తుఫాను లాంటి స్వరం, తూటాల కన్నా గట్టిగా గుచ్చే పాటలు, నిరుపేద గుండెల్లో నిప్పు పెట్టే గీతాలు- ఇవన్నీ కలిపి గద్దరన్నా.

మట్టి గుండెల్లో పుట్టి, మట్టి వాసనతో జీవించి, మట్టి రక్తం కోసం పాడిన గద్దర్, తెలంగాణ ఆత్మలో చిరస్థాయిగా నిలిచాడు.

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఆయన వర్ధంతి సందర్భంగా అక్షరాంజలి ఘటిస్తూ,

"గద్దర్ గొంతు మౌనమైనా, ఆయన గీతం శాశ్వతం - విప్లవం మరణించదు, వీరుడు చావడు" అని పేర్కొన్నారు.

గద్దర్ జీవితం - చైతన్యమే ఆయన పాఠం

గద్దర్ అసలు పేరు గుమ్మడి విత్తల్ రావు.

సమాజపు అన్యాయాన్ని, పేదరికపు కేకలను, రైతు-కూలీల బాధలను తూటాల్లా మార్చి, స్వర రూపంలో పాడిన మహానుభావుడు.

నక్సల్బారి చలనం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఆయన పాదయాత్ర, రక్తయాత్ర, గీతయాత్ర కొనసాగింది.

కాల్చివేయాలనుకున్నా, కాల్చలేని ఆలోచన - మౌనం చేయాలనుకున్నా, మౌనమవని ఆత్మ ం అదే గద్దర్.

ప్రాసలో గద్దర్ ప్రతిధ్వని
"పాట ఒకటి పాడితే పర్వతం కదిలేది,
రాగం ఒకటి పలికితే రక్తం మరిగేది,
మాట ఒకటి పలికితే మైకం దూరేది,
గద్దర్ అన్నా, నీ శబ్దమే విప్లవం!"
వేమన మాటలలో
"నీతి మాట విన్నపుడు, నరహృదయం కదలాలి,
అది కదలకపోతే గద్దర్ గానం వినాలి"
సమాజానికి గద్దర్ ఇచ్చిన పాఠం

1. ప్రేమతో కూడిన పోరాటం - గద్దర్ పాటల్లో ఆగ్రహం ఉంది, కానీ ఆగ్రహం వెనుక ప్రేమ ఉంది.
2. సాంఘిక సమానత్వం - జాతి, వర్గం, మతం అనే గోడలు కూల్చి, మనిషి మాత్రమే ముఖ్యమని గుర్తు చేశాడు.
3. స్వేచ్ఛ కోసం నిరంతర పోరాటం - విప్లవం ఒక్క రోజుకి కాదని, అది తరాల పోరాటమని చాటి చెప్పాడు.







ప్రజాధర్మ పార్టీ సందేశం

చుంచు కుమార్ గద్దర్ వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన గీతాలు పాఠశాలల్లో, గ్రామ సభల్లో, యువజన వేదికల్లో పాడాలని, గద్దర్ చెప్పిన మార్గం - సమానత్వం, న్యాయం - ప్రతి మనసులో వెలిగించాలని సూచించారు.

"గద్దర్ పాట ముగిసిపోదు,
అది గాలిలా తిరుగుతూ ఉంటుంది,
కూలీ ఊపిరిలో, రైతు చెమటలో,
విద్యార్థి కలలో, స్త్రీ కన్నీటిలో
జయహెూ గద్దరన్నా
నీ గానం రేపటి తరాలకు దీప్తి,
నీ జీవితం విప్లవానికి శాశ్వత గాథ.

# రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన రవాణా శాఖ మంత్రి ప్రభాకర్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8



సోదరీ సోదరుల ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్క తమ్ముడు అన్నా చెల్లెల మధ్య అపారమైన ప్రేమను సూచించే పండుగ రక్షాబంధన్.. రాఖీ పండుగ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారం.. సోదరుడిని మించిన ధైర్యం.. సోదరిని మించిన స్నేహితులు ఈ భూమి మీద ఎవరూ ఉండరు..రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ రాఖీ పండుగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం, అదృష్టం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.. రాఖీ పండుగ సోదర భావాన్ని పెంచుతుంది.. అక్కా, చెల్లెళ్ళ రక్ష తమ గురుతర బాధ్యత రక్షా బంధన్. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తుంది. మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తుంది. వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుంది. మహిళల సాధికారత లక్ష్యంగా పని చేస్తోందనీ.ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మతం దాచి పెళ్లి చేసుకుంటే ఇకపై చెల్లదు
## 10ఏళ్ల జైలు శిక్షప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

మత మార్పిడిలపై హరియాణా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు హరియాణా చట్టవ్యతిరేక మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022ను పాటించాలని జిల్లా కలెక్టర్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం మతాన్ని దాచి చేసుకున్న పెళ్లి చెల్లదు. ఇంకా చట్టరీత్యా విచారణను ఎదుర్కోవాల్సి ఉ ంటుంది. దీంతో పాటు వివాహం కోసం జరిగే మతమార్పిడిని ఈ చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు శిక్షలు విధిస్తారు. అవేంటంటే

చట్ట వ్యతిరేక మత మార్పిడి 1–5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా

మతాన్ని దాచిపెట్టి వివాహం 3–10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు.

ఎస్సీ, ఎస్టీకి చెందిన మైనర్ లేదా ఇతర వ్యక్తులను మతం మారిస్తే 4–10 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ.3 లక్షల జరిమానా

సామూహిక మత మార్పిడి (ఇద్దరికి మించితే) 5–10ఏళ్ల జైలుశిక్ష, సుమారు రూ.4 లక్షల జరిమానా

చట్ట వ్యతిరేక మత మార్పిడి ద్వారా జన్మించే శిశువును చట్టబద్ధంగానే పరిగణిస్తారు. అయితే, పిల్లల వారసత్వ హక్కులు మాత్రం మతం ఆధారంగా కాకుండా సాధారణ వారసత్వ హక్కులు వర్తిస్తాయి.

చట్టం ప్రకారం మత మార్పిడి ఎలా?

మతం మారాలని భావిస్తున్న వ్యక్తి మొదటగా డిప్యూటీ కమిషనర్ ఎదుట సంబంధిత డిక్లరేషన్ ఫారమ్ను నింపాలి. ఒకవేళ మతం మారే వ్యక్తి మైనర్ అయితే, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఫారమ్ బీ నింపాలి. మత పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో మార్పిడి జరుగుతుంటే అందుకు సంబంధించిన వివరాలను ముందుగానే ఫారమ్ సీ ద్వారా అందించాలి. ఆ తర్వాత వీటిని పరిశీలించి డిప్యూటీ కమిషనర్ నోటీసులు జారీ చేస్తారు.

మత మార్పిడిని ఎలా ఆపాలి?

నోటీసులు జారీ చేసిన తర్వాత ఎవరైనా 30 రోజుల లోపు డిప్యూటీ కమిషనర్కు అభ్యంతరాలు తెలపాలి. గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తారు. మత మార్పిడి బలవంతంగా, మోసపూరితంగా జరిగినట్లు తేలితే దీనిని రద్దు చేస్తారు. అయితే, ఎవరి మత స్వేచ్ఛను అడ్డుకోమని ప్రభుత్వ ఉద్దేశం కాదని, దీని పేరిట చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమేనని తెలిపింది.

# రాఖీ పండగ ఎఫెక్ట్
## హైదరాబాద్‌లో కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

రాఖీ పండగ సందర్భంగా హైదరాబాద్ లో సందడి మొదలైంది. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున అక్కాచెల్లెళ్లు బయల్దేరారు. ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కిక్కిరిసిపోయాయి. తెలంగాణ ఆర్టీసీ 'రాఖీ స్పెషల్' పేరుతో ప్రత్యేక బస్సు సర్వీసులు అందిస్తోంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డీలక్స్, సూపర్ లగ్జరీ వంటి బస్సుల్లో ముందే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర నిరాశ పడుతున్నారు.

# ఖమ్మంలో కన్నీటి రాఖి
## తాడేపల్లి తమ్ముడికి రాజు కట్టిన అక్క



ఖమ్మం నివాస్ న్యూస్ ఆగస్టు 8

కూసుమంచి మండలంకృష్ణాపురం గ్రామంలో హృదయ విధారక ఘటన విష జ్వరం బారిన పడి కన్నుమూసిన గ్రామానికి చెందిన పందిరిఅప్పిరెడ్డి (25) పాడితే కాటికి వెళుతున్న తరుణంలోనూ తమ్ముడికి రాఖీ కట్టి ప్రేమను చాటుకున్న సోదరి

# ట్రంపు దెబ్బకు రొయ్యల రైతు కుదేలు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

అమెరికా సుంకాల పెంపుతో తగ్గిన రొయ్యల ధరలు

పంట చేతికొచ్చే దశలో ఆక్వా రైతుకు కోలుకోలేని దెబ్బ

ఆక్వా రంగంపై ప్రభావం ఉంటుందన్న సిఎం చంద్రబాబు

మన దేశం నుంచి అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతుండడంతో అక్కడ ఏ నిర్ణయం తీసుకున్నా ఇక్కడ ఈ తీవ్ర ప్రభావం పడుతోంది.

అమెరికా అధ్యక్షులు ట్రంప్ భారత్ ను రష్యాతో వాణిజ్యంపై హెచ్చరిస్తూ సుంకాల పెంపును ప్రకటించారు.

తొలుత 25 శాతం సుంకం

విధించారు. ఆ తర్వాత మరో 25 శాతం కూడా విధించారు. దీంతో, సుంకం 50 శాతానికి చేరింది. దీంతో, రెండు, మూడు రోజుల్లోనే రొయ్యలు పతనమయ్యాయి. ట్రంప్ ప్రకటనను

అడ్డుపెట్టుకొని కూడా వ్యాపారులు ధరల తగ్గిస్తున్నారని రైతులు చెబుతున్నారు. పంట చేతికి వచ్చే దశలో ఈ పరిణామాలతో వారు తీవ్రంగా

నష్టపోతున్నారు. ఈ నెల రెండున 'అన్నదాతా సుఖీభవ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా దర్శి వచ్చిన సిఎం చంద్రబాబు కూడా ట్రంప్ సుంకాలు పెంపు ప్రభావం ఆక్వా రంగంపై పడుతుందని చెప్పారు.

ప్రత్యామ్నాయాలు

ఆలోచించాలి. ఎగుమతులపైనా ఆంక్షలు, ప్రభావం

కంపెనీలు కూడా రొయ్యలను విదేశాలకు ఎగుమతిపైనే దృష్టి పెడుతున్నాయి. శింగరాయకొండ వద్ద ఉన్న భారీ ప్రాసెసింగు కంపెనీలు ఎగుమతులపైనే నడుస్తున్నాయి.

నిలిచిన ఎగుమతులు

ఒక కంటైనర్లో 16 టన్నులు ఎగుమతి అవుతుంటాయి. దీని విలువ సుమారు రూ.1.28 కోట్ల వరకూ ఉంటుంది. గతంలో ఐదు శాతం

ట్యాక్స్ ప్రకారం ఎగుమతిదారులు రూ.6.40 లక్షలు ఉండడంతో మొత్తంగా ఆక్వా రంగం సంక్షోభంలో కట్టేవారు. సుంకం 50 శాతానికి పెంపు వల్ల పడింది.

ధరల పతనం ఇలా...??

ఇటీవల వరకూ 20 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.640 ఉండగా, ఇప్పుడు రూ.590కు పడిపోయింది. 30 కౌంట్ ధర రూ.470, 40కౌంట్ ధర రూ.380 ఉంది. వీటి ధర సగటున కిలోకు ధర రూ.40 పతనమైంది. ఈ లెక్కన టన్నుకు రూ.4 లక్షల వరకూ నష్టం వాటిల్లుతోంది. వెనామీ రొయ్య వంద కౌంట్ రూ.250 నుంచి 220 కు పడిపోయింది.

ఎగుమతుల్లో 20 శాతమే అమెరికాకు..

మన రాష్ట్రం నుంచి రొయ్యలు అమెరికాకు 20 నుంచి 30 శాతం ఎగుమతి అవుతుంటాయని ఆక్వా రైతులు తెలిపారు. ఎక్కువగా శాతం చైనా, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

అమెరికా ప్రభావమే ఎక్కువగా ఎగుమతులపై ఉంటుందని చెబుతున్నారు. రొయ్యలను దేశీయ వినియోగం తక్కువగా ఉంది. రెస్టారెంట్లలోనూ వీటిని తక్కువగా వినియోగిస్తున్నారు. ఆక్వా ఇప్పుడు రూ.64 లక్షలు కట్టాలి. దీంతో, ఎగుమతులు నిలిచిపోయాయి.

తక్కువ కౌంట్

రొయ్యలను స్థానిక రెస్టారెంట్లు, మార్కెట్లలో అమ్మకాలు చేస్తే ధరలు హెచ్చుతగ్గుల సమయాల్లో నష్టం తగ్గే వీలుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోస్తా ప్రాంతంలో ఆయువుపట్టుగా ఆక్వా సాగు ఉంది.

# సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోమన ప్రభుత్వ జూనియర్ కళాశాల జిన్నారం నూతన విద్యార్థులకు స్వాగతోత్సవం



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 8

నేడు 08.08.2025 రోజున గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో గత సంవత్సరానికి రెట్టింపు 148 అడ్మిషన్లతో మొత్తము 217 మంది విద్యార్థులతో కళ కళ లాడుతున్న మన కళాశాలలో ఫ్రెషర్స్ డే ఆనందంగా ..వైభవంగా జరిగింది. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి .శ్రీ గోవింద్ రామ్ , మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ దేవదాస్ , జిన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హన్మంతు అతిథులుగా విచ్చేసి ద్వితీయ, ప్రథమ సంవత్సర కళాశాల,మరియు గ్రూప్ టాపర్ లకు గోల్డ్ మెడల్స్ ఇవ్వటం తదుపరి ఈ మధ్య పదోన్నతి పై ప్రిన్సిపాల్స్ గా వెళ్లిన కృష్ణ రావు ఐలయ్యలి ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికి.. ఆపై విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగవైభవంగా అలరించాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు. అధ్యాపకులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలతోజి మీ కళింగ కృష్ణ కుమార్ ప్రాచార్యులు ప్ర.జూ.క.జిన్నారం

# డిజిటల్ అరెస్ట్..!
## భయాన్ని ఆయుధంగా మారుస్తున్న సైబర్ మోసం..!




హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 8:

ఇప్పటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో మనపై దాడి చేస్తున్నారు. వాటిలో అత్యంత ప్రమాదకరమైనది "డిజిటల్ అరెస్ట్".

ఇది వింటేనే ఆశ్చర్యంగా అనిపించినా, దీని వెనుక ఉన్న మోసపద్ధతి భయాన్ని, అవగాహన లోపాన్ని ఉపయోగించుకోవడమే.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – సైబర్ సెక్యూరిటీ పరిశోధన విద్యార్థి చించు కుమార్ విశ్లేషణ ప్రకారం:

"ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటం కేవలం జాగ్రత్త కాదు ం అది ప్రతి పౌరుని బాధ్యత. ఆన్‌లైన్ భద్రతను నిర్లక్ష్యం చేయడం అంటే నేరగాళ్లకు ద్వారం తెరవడమే."

మోసం ఎలా పనిచేస్తుంది?

నేరగాళ్లు పోలీస్ / CBI / NCB / RBI అధికారులుగా నటిస్తారు

నకిలీ ఐడీలు, లోగోలు, వీడియో కాల్ ద్వారా మీపై కేసు ఉందని భయపెడతారు

"విచారణ పూర్తయ్యే వరకు వీడియో కాల్‌లో ఉండాలి" అంటూ మీను మానసికంగా బంధిస్తారు

చివరగా బ్యాంక్ వివరాలు, డబ్బులు అడుగుతారు ం ఇవ్వకపోతే వారెంట్ జారీ అవుతుందని బెదిరిస్తారు

ప్రజలకు సూచనలు

ఎలాంటి ప్రభుత్వ సంస్థ ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదు

OTP, UPI PIN, బ్యాంక్ వివరాలు ఎప్పుడూ పంచుకోవద్దు

అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే కట్ చేసి 1930 కి ఫిర్యాదు చేయండి

భయపెట్టే వీడియో కాల్ వస్తే కుటుంబ సభ్యులు లేదా స్థానిక పోలీసులను సంప్రదించండి

ఎందుకు ఇది హైలైట్ చేయాలి?

ఈ మోసం మన నమ్మకాన్ని, భయాన్ని, సాంకేతిక పరిజ్ఞానం లోపాన్ని వాడుకుంటుంది.

విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ం ఎవరూ మినహాయింపు కాదు.

సమాజం మొత్తం అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి మోసాలకు తాళం వేయగలం.

స్టేటస్ మెసేజ్

"అధికారుల పేరుతో భయపెట్టే కాల్? – వెంటనే అనుమానించండి, చర్య తీసుకోండి.

ఆన్‌లైన్‌లో భద్రత ఒక ఎంపిక కాదు – అది మన బాధ్యత."

# అనంతపురం జిల్లా ఎస్పీ ఉత్తర

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 8

శెట్టూర్ పోలీస్ స్టేషన్ Cr. No క్రైమ్ నెంబరు 70/ 2025 U/s 351 (2), 118(1) 103 (1) r/w 3(5) బి ఎన్ ఎస్ యాక్ట్

అరెస్ట్ కాబడిన ముద్దాయిలు

1. చింతర్లపల్లి మరెక్క, వయస్సు 34 సం భర్త పేరు మర్రిస్వామి, శెట్టూర్ గ్రామము మరియు మండలం
2. కాలిన లక్ష్మన్న, వయస్సు 26 సం తండ్రి పేరు మర్రిస్వామి, యర్రబోరేపల్లి గ్రామము , శెట్టూర్ మండలం.
3. కాలిన రాజు వయస్సు 24 సం, తండ్రి పేరు మర్రిస్వామి, యర్రబోరేపల్లి గ్రామము , శెట్టూర్ మండలం.
4. కరిడిపల్లి వన్నూరక్క, వయస్సు 39 సం, భర్త రామచంద్ర , శెట్టూర్ గ్రామము మరియు మండలం
5. హరిజన తిప్పేస్వామి , వయస్సు 42 సం, కరిడి పల్లి నింగప్ప, కరిడిపల్లి గ్రామము, శెట్టూర్ మండలం.



పై ముద్దాయిలను పై కనబరచిన కేసులో ఈ దినము అనగా 08.08.2025 వ తేది సుమారు 10.30 ఉదయం గంటలకు కల్యాణదుర్గం నుండి కుందుర్పి గ్రామనికి పోవు రోడ్ లో చిన్నంపల్లి గేటు వద్ద, అనంతపురం జిల్లా ఎస్ పి. ఉత్తర్వుల మేరకు కల్యాణదుర్గం సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ పి.రవి బాబు పర్యవేక్షణ లో కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. నీలకంటేశ్వర చే అరెస్ట్ చేయడమైనది.

నేరము యొక్క సారాంశము :– పిర్యాది కుమారుడు గగన్ మరియు ముద్దాయి అయిన మరెక్క కుమారుడు క్రిష్ ఇద్దరు శెట్టూరు గ్రామము నందు ఎం.పీ.పీ స్కూల్ నందు 3 వ తరగతి చదువుతున్నారు అని వారు ఇరువురు స్కూల్ నందు గొడవపడి ఇంటికి వచ్చి జరిగిన విషయము పిర్యాది తో చెప్పగా సదరు విషయము లో పిర్యాది ముద్దాయి ఇంటి వద్దకు వచ్చి నా కుమారున్ని నీ కుమారుడు కొట్టినాడు అని ముద్దాయిని అడుగగా అందుకు ముద్దాయి అయిన మరెక్క నా కుమారుడు కొట్టలేదు అని పిర్యాది ని నా దుర్భాషలు తిట్టి ఇంకోకో సారి మా ఇంటి దగ్గరకు వచ్చే నీ అంతు చూస్తాము అని పిర్యాది పై దాడి చేసి బెదిరించినది. తర్వాత పిర్యాది ఇంటికి వచ్చి జరిగిన విషయము తన భర్తకు చెప్పినది. 04.08.2025 వ తేది రాత్రి సుమారు 09.00 గంటల సమయములో పిర్యాది ప్రమీల మరియు మృతుడు అయిన తన భర్త ప్రకాష్ లు ముద్దాయి ఇంటిదగ్గరకు పిల్లల గొడవ విషయం లో ముచ్చర్లపల్లి ప్రమీలమ్మ, ఆమె భర్త ప్రకాష్ ఇద్దరు కలిసి సదరు మారెక్క ఇంటి దగ్గరకు మారెక్క, సదరు ప్రమీల తో నీకు ఇంతకు ముందే చెప్పినాను కదా మరలా నీ భర్తను తీసుకొని వచ్చినావు ఇప్పుడు మిమ్మల్ని చంపితే కు దిక్కు ఎవరు అని ప్రమీల, ప్రకాష్ ల పై దాడి చేయటానికి తన తమ్ముళ్ళు లక్ష్మన్న,రాజు మరియు ఇంకా కొంతమందిని పిలిపించుకుని ఉండి వారి పై దాడి చేసి నన్ను ఇష్టానుసారంగా తిట్టి ప్రకాష్ పై దాడి చేసి కిందకు తోసి మారెక్క, ఆమె తమ్ముళ్ళు లక్ష్మన్న, రాజు మరియు కొంతమంది ప్రకాష్ ను చేతులతో గుద్ది, కాళ్ళతో ఇష్టాను సారంగా తన్ని తొక్కినారు. అంతట వారు ప్రకాష్ ను కొడుతూ ఉంటె ప్రమీలమ్మ గట్టిగా అరవగా నా అరుపులు విని గంగాధర, శ్రీనివాసులు, నారాయణలు వచ్చి ప్రమీలను, ప్రకాష్ లను పై వారి బారి నుండి విడిపించడానికి ప్రయత్నం చేయగా మారెక్క పెద్ద తమ్ముడు లక్ష్మన్న అక్కడే పడి ఉన్న కట్టే తీసుకుని గంగాధరను కొట్టగా గంగాధర నుదిటి పైన రక్త గాయమై కింద పడి పోగా చుట్టుపక్కల వారు వచ్చి పై వారి నుండి ప్రమీలను, ప్రకాష్ విడిపించినారు. అంతట ప్రమీలమ్మ దెబ్బలు తగిలిన ప్రకాష్ ను ఆటోలో శెట్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోని పోగా అక్కడ వారు ప్రకాష్ ను పరీక్షించి కల్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి పొమ్మని సలహా ఇవ్వగా వెంటనే ప్రకాష్ ను, గంగాధర ను ఆటో లో కల్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి 04.08.2025తేది రాత్రి సుమారు 11.10 గంటలకు తీసుకుని రాగా అక్కడ డాక్టర్ ప్రకాష్ ను పరీక్షించి అప్పటికే చనిపోయినాడని నిర్ధారించినారు. దీని పై శెట్టూరు పోలీస్ స్టేషన్ cr no.70/2025 ఖ/ం 351(2), 118(1).103(1) r/w 3(5) బి.ఎన్.ఎస్ Act గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పై తెలుపబడిన ముద్దాయిలను ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడమైనది.

# ట్రంప్ భారత దేశం ఎదుగు దల ఓర్వలేక 50% టారిఫ్ పన్ను విధిస్తే రాహుల్ గాంధీ ట్రంప్ ను సపోర్టు చేస్తున్నాడు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

ఈ మధ్య కాలంలో చైనా వాళ్ల ను సపోర్టు చేస్తున్నాడు

పాకిస్తాన్ కు సపోర్ట్ చేస్తున్నాడు

ముస్లిం లకు సపోర్ట్ సపోర్ట్ చేస్తున్నాడు

క్రిస్టియన్లు ను సపోర్టు చేస్తాడు

కానీ హిందువులు మీద కాశ్మీరు లో, బెంగాల్ లో, బంగ్లాదేశ్ లో, పాకిస్థాన్ లో ఏం జరిగిన ఏమి మాట్లాడదు

భారత దేశం ఉంటాడు, విదేశాల్లో భారత దేశం మీద, మోదీ ప్రభుత్వం మీద అసత్య ప్రచారం చేస్తున్నారు.

మోదీ ప్రభుత్వం మీద కోపంతో ట్రంప్ కు, పాకిస్తాన్ కు సపోర్టు చేస్తాడు

రాహుల్ గాంధీ:

చైనా వాళ్ల ను సపోర్టు చేస్తాడు

పాకిస్తాన్ ను సపోర్ట్ చేస్తాడు




అమెరికా వాళ్లను ను సపోర్టు చేస్తాడు

ముస్లిం లను సపోర్ట్ చేస్తాడు

క్రిస్టియన్లు ను సపోర్టు చేస్తాడు

హిందువులు మీద కాశ్మీరు లో, బెంగాల్ లో, బంగ్లాదేశ్ లో, పాకిస్థాన్ లో ఏం జరిగిన ఏమి మాట్లాడదు

భారత దేశం ఉంటాడు, విదేశాల్లో భారత దేశం మీద, మోదీ ప్రభుత్వం మీద అసత్య ప్రచారం చేస్తున్నారు.

మోదీ ప్రభుత్వం మీద కోపంతో ట్రంప్ కు, పాకిస్తాన్ కు సపోర్టు చేస్తాడు

# 13న రామచంద్రపురంలో జాబ్ మేళా

రామచంద్రపురం : ఈ నెల 13వ తేదీన రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్ మేళాను నిర్వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్స్, ట్రైటెక్, ఆవిష్కరన్, ఎంఆర్‌ఎఫ్, వెల్స్పూన్ వంటి దిగ్గజ కంపెనీలు హాజరుకానున్నయని వెల్లడించారు. ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్స్‌లో 10వ తరగతి, ఐటిఐలో కార్పెంటర్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, మేషన్, వెల్డర్, ప్లంబర్, వైర్‌మెన్, ఎలక్ట్రీషియన్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ట్రేడులు చేసిన వారు అర్హులన్నారు. 35 సంవత్సరాలలోపు పురుష అభ్యర్థులకు రెండు నెలల శిక్షణ తదుపరి ఉద్యోగం ఇస్తారన్నారు. వివిధ రకాల టెక్నీషియన్‌లకు రూ.16 వేల నుంచి రూ.18 వేల వరకూ జీతం ఉంటుందని, ఎంపికైన వారు వైజాగ్, అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో పని చేయాల్సివుంటుందని వివరించారు. రెండు నెలల శిక్షణ కాలంలో ఎటువంటి జీతం ఉండదన్నారు. ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తారని తెలిపారు. ట్రైటెక్‌లో ఐటిఐ ఫిట్టర్ చదివిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు పురుష అభ్యర్థులకు టెక్నిషియన్స్ పోస్టులకు, ఆవిష్క రన్‌లో 10వ తరగతి చదివిన 18 నుంచి 35 అభ్యర్థులకు అసెంబ్లీ ఆపరేటర్